K.బాలచందర్

శ్యాంప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్

మన్మధలీల

మాగంటి రవీంద్రనాథ్ చౌదరి

విజయ బాపినీడు





న టీ న టు లు

జయప్రద
వై. విజయ
జయ విజయ
సునందిని
హేమాచౌదరి
కుచల కుమారి

మరియూ

హలం

నూతన నటుడు

కమలహాసన్

సాంకేతికవర్గం

మాటలు, పాటలు: వేటూరి
మ్యూజిక్ : చక్రవర్తి
కెమెరా : లోకనాథ్
ఎడిటింగ్ : సత్యం
పాటలు : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, సుశీల, ఎల్. ఆర్. ఈశ్వ
[illegible] : [illegible] : [illegible] ఎస్. సుబ్బారావు.
ఆర్ట్ : [illegible]
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ : కె. ఎ. రమణారావు
ఆఫీస్ ఇన్‌ఛార్జ్ : [illegible] సుబ్బారావు

కథ స్క్రీన్‌ప్లే, దర్శకత్వం : కె. బాలచందర్

మాగంటి రవీంద్రనాధ్ చౌదరి   నిర్మాణత : విజయ బాపినీడు

కథా సంగ్రహం

కథలు ఎన్నో రకాలు. భార్యను ఏడిపించే భర్త కథ, భర్తను తూలనాడే భార్య కథ. వీరిద్దరూ బాగుంటే కళ్ళల్లో నిప్పులు పోసుకుని, భార్యాభర్తల మధ్య తగాదాలు పెట్టే అమ్మలక్కల కథ.... "మన్మథలీల" కథ మాత్రం ఆ రకం కథ కాదు.

అనగనగా ఒక హీరో. అతనికి భార్య అంటే ఎంతో ప్రేమ. ఆ హీరో దగ్గర ఓ గుర్రం వుంది. వీధిలో ఆడది కనిపిస్తే చాలు....ఆ గుర్రం ముందుకు పరిగెడుతున్నదైనా సరే, ఆగి, వెనక్కి పరిగెత్తడం ప్రారంభిస్తుంది. అలాగే ఆ హీరోకి ఓ కారు వుంది. చాలా అందమైన కారు. [illegible] కారు. గుర్రంలాంటి బుద్ధే ఆ కారుది కూడా. పరాయి ఆడదాని నీడ కనిపిస్తే చాలు, ఆ కారు బ్రేక్‌డౌన్ అయినట్టు నిలబడిపోతుంది.

హీరో అంటే హీరో భార్యకు చెప్పలేనంత అభిమానం. వెనక్కి పరుగులు తీసే ఆ గుర్రాన్ని, ఎక్కడపడితే అక్కడ (అమ్మాయిల నీడ ఎక్కడ కనిపిస్తే అక్కడ) ఆగిపోయే కారుని అమ్మేయమని ఆమె తెగపోరు పెడుతూవుండేది.

అయినా హీరోకి [illegible] అభిమానం, అవి బరితెగిస్తుంటే గదమాయించలేదు. అలా అని చెప్పి భార్యనూ తిరస్కరించలేదు.

గుర్రాన్ని, కారుని [illegible] చేసేవాళ్ళకి మొరపెట్టాడు. మెకానిక్‌లకు చూపించాడు. ప్రయోజనం లేకపోయింది.

"మీకు పరాయి [illegible]" అని భార్య అతడిని నిలదీసి అడిగిందోసారి.

ఇదివరకు మహారాజులకు చాలామంది భార్యలుండేవారు. మొదటి భార్యను పట్టమహిషి అనీ మిగతా భార్యలను రాణీలని అనేవారు. కాని యీనాడు అటువంటి పద్ధతి లేదు.

అటువంటప్పుడు యీ చిత్రంలో ఒక హీరోకి అనేకమంది హీరోయిన్లు (జయప్రద, వై. విజయ, జయవిజయ, సునందిని, హేమాచౌదరి మరికొందరు) ఏమిటి?

ఆడదాన్ని చూస్తే వెనక్కి పరిగెత్తే గుర్రమూ, ఆడదాని నీడచూస్తే ఆగిపోయే కారూ సంగతి ఏమిటి?

[illegible] "మన్మథలీల" చూడండి.

పాటలు

నెం: 1 పాడినవారు: యస్. పి. బాలసుబ్రహ్మణ్యం.

మన్మథలీల మధురము కాదా!
మనస్సున రేపే తీయని బాధ!
ఇంత మైకమున కొత్త వలపులే నేర్పిస్తుంది
ఎంతవారలను కాంతదాసులుగా మారుస్తుంది ||మన్మ||

కొంటెగ చిన్నది నవ్వుతూ వుంటే
ఆగును ఊపిరి ఒక్క క్షణం
ముద్దుల గుమ్మ ఎదురుగ వుంటే
హద్దులు దాటును పడుచుదనం. ||మన్మ||

సృష్టికి మదనుడే మూలమట
ప్రతి మనిషీ వాడికి దాసుడట
వలపే తీయని వ్యసనమట
పురుషజనానికి అది సహజమట ||మన్మ||

పాట నెం: 2 పాడినవారు: యస్. పి. బాలసుబ్రహ్మణ్యం

ఫట్ ఫట్ ఛట్ ఛట్ - ఛట్ ఛట్ ఫట్ ఫట్
ఫట్ ఫట్ ఛట్ ఛట్ - ఛట్ ఛట్ ఫట్ ఫట్
ఇన్నాళ్ళ మేనక, నేడొక ఊర్వశి
ఎలా తమ్ముకుతూ ఎవతీ అమ్మడూ

సీతో వచ్చింది మాయలమారి
నన్నే మెచ్చింది రాజకుమారి ||ఫట్||

ఇంద్రుని కెంపరు ఇంతులు కలరో
చంద్రుని కెంపరు సఖులున్నారో
వేరెవరు మనకూ వుండాలిరా
నేనా బేటా మనలో మాట
సుందరి పిట్ట మన్నో వేట
గాలంలో సీతంటే మొనగాణ్ణిరోయ్ ||ఫట్||

దేశమంతా పడవడుతుండగా
దీనులు యెక్కువ కన్నులుండగా
నాలుగ చేయుచ మహారాజా
ధర్మం, నీతి, పాపం, పుణ్యం
న్యాయం, నియమం గోతిలో వేసి
సరదా తీర్చుకో యువరాజా ||ఛట్||

కండల్లోన పొగరే వుంటే
చేతిలోన చిల్లర వుంటే
జల్సా చేద్దాం ఒక పూట
పాపం పుణ్యం, హద్దూ పద్దూ
అసలే వద్దు. ఇదిరా బేటా మనలో మాట ||ఫట్||

ప్రతీకా మేరీతా, అయ్ మేరా బుల్ బుల్
ప్రతీకా మేరీతా, అయ్ మేరా బుల్ బుల్
హమ్ హైగమ. కహాసీ హై సాహయీ
టీక్ టీక్ మందిర్. హమ్ దోనో. కుముకూ హై
తూ ఏంకి బారాత్ - ముజుకో దీవర్ హై
దోస్తి, దోస్తీ హై ||ప్రతీ||

పాట నెం: 3 పాడినవారు: యస్. పి. బాలసుబ్రహ్మణ్యం, సుశీల.

మధు: కుశలమేనా కుర్రదానా?
నీ హృదయమూ శాంతించెనా? ||కు||

శేఖ: కుశలమేనా భామలంతా?
మీ విషయమూ నేనెరుగనా? ||కు||

మధు: నన్నెందరో కోరి కోరి వెంటాడినా
ఉండలేక నే తిరిగినా
ఊరిలోన విహరించినా
నా ప్రాణం నీవే సుమా ||కు||

శేఖ: స్త్రీ అన్నది ఒక్కసారే ప్రేమించునే
ఒకరితోనే జీవించునే
ప్రేమించి లాలించునే
మా నీతి మీకున్నదా?
మీ విషయమూ నేనెరుగనా? ||కు||

శేఖ: పసిపిల్లతో ఇంట ఉంటే యిల్లాలికి
కొంత శాంతి ప్రతి దానికి
ఆ భాగ్యం కరువైనది
మీ మనసే రాయి అయినది

మధు: ఈ రోజున తెలుసుకుంటి నదీ
పిల్ల అంటే కాదంటినా
ఒక్కటైతే యిక ఆగునా ||కు||

మధు: నా పెన్నిధి నా మీద దయగన్నది
కోడెవయసు కోరి కోరి రమ్మన్నదీ
పక్కమీద చోటున్నది, ఇద్దరినీ రమ్మన్నది

శేఖ: ఇలా కోరితే కోరుకున్న సుఖం యివ్వనా?
పరులకన్నా హీనమయితినా?
కవ్వించి మురిపించనా, ప్రేమించి లాలించనా? ||కు||

పాట నెం: 4 పాడినవారు: యస్. పి. బాలసుబ్రహ్మణ్యం,
యల్. ఆర్. ఈశ్వరి.

మధు : హల్లో
భార్గవి : హల్లో

మధు : హల్లో మైడియర్ రాంగ్ నెంబర్
గొంతుకే వింటే ఎంత మధురం
చెంతకే వస్తే ఎంత స్వర్గం
నీ వింత శృంగారం
ఒకమారు చూపగరాదా ॥హల్లో॥

భార్గవి : చూపితే ఏముంటుంది అందం
ఎందుకో నీలో అంత తాపం
అనుభవం ఎంతో రుచి
ఆగితే బాగుంటుంది
హల్లో

మధు : హల్లో మైడియర్ రాంగ్ నెంబర్

భార్గవి : చూపితే ఏముంటుంది అందం
ఎందుకో నీలో అంత తాపం

మధు : కవుల కల్పనవో

భార్గవి : నో

మధు : మరుమల్లె తేనెవో

భార్గవి : నో నో

మధు : శిల్పసుందరివో....మరుమల్లె తేనెవో
తెల్పగా రావో

భార్గవి : పూవునై వస్తే
ఆగరే మీరు

మధు : [illegible]

భార్గవి : పూవునై వస్తే ఆగరే మీరు
[illegible] కోరి గొడవపెడతారు

మధు : ఐ డోంట్ మైండ్
ఒకమారు చూపగరావో

భార్గవి : నో నో

మధు : హల్లో మైడియర్ రాంగ్ నెంబర్ ॥హల్లో॥

భార్గవి : [illegible]

మధు : [illegible] వస్తే చాలు మధురం.

భార్గవి : [illegible] ఎవరయినా....

మధు : [illegible] నువ్వే ఇంకెవరూ లేరు

భార్గవి : [illegible] పోదా

మధు : మోజు తీర్చరాదా

భార్గవి : మురిపాలు చాలండి

మధు : మురిపించ వద్దండి ॥హల్లో॥

శ్యాంప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్

ప్రొడక్షన్ నెం. 1

యువ్వనం కాటేసింది

దర్శకత్వం : దాసరి నారాయణరావు

ప్రొడక్షన్ నెం. 2

మన్మథలీల

దర్శకత్వం : కె. బాలచందర్

ప్రొడక్షన్ నెం. 3

సినిమాపేరు ప్రేక్షకులు నిర్ణయించవలసివుంది.

ఫొటోగ్రఫీ & డైరెక్షన్ : విన్సెంట్

ప్రొడక్షన్ నెం. 4

కామం - క్రోధం - మోహం

దర్శకత్వం : దాసరి నారాయణరావు

